11, 12 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్
సిఐటియు తిరుపతి జిల్లా మహాసభలు డిసెంబర్ 11, 12 తేదీలలో రెండు రోజులు పాటు తిరుపతిలో ఘనంగా జరగనున్నాయని ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో తెలిపారు. 11వ తేదీ ఉదయం మున్సిపల్ కార్యాలయం నుంచి రామ తులసి కళ్యాణ మండపం వరకు కార్మికులతో మహాప్రదర్శన జరుగుతుందని అనంతరం ప్రారంభ సభ ఉంటుందని, సభలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు ఉపాధ్యక్షులు పి. అజయ్ కుమార్‌లు పాల్గొంటారని తెలిపారు. రెండు రోజులపాటు ప్రతినిధుల సభ జరుగుతుందని 12వ తేదీ సాయంత్రం నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందని కందారపు మురళి ఆ ప్రకటనలో పేర్కొన్నారు. సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తిరుపతి జిల్లా కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు.

సముద్ర తీరప్రాంత మండలాలు..

మరింత అప్రమత్తంగా ఉండాలి

అత్యవసరం అయితే తప్ప ప్రజలు బయట తిరగొద్దు

తుపాన్ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు సర్వం సన్నద్ధం: కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మాండూస్ తుపానుగా మారి జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో 9 నుంచి 11వతేదీ వరకు భారీ వర్షాలు ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఆదేశించారు. జిల్లా ప్రధాన కార్యస్థానం, మండల కేంద్రాల్లో 24/7 కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసామని మాండూస్ తుపాను నేపథ్యంలో తీరప్రాంత ఐదుమండలాలు చిల్లకూరు, కోట, వాకాడు, సూళ్ళూరుపేట, తడ మరింత అప్రమత్తత అవసరమన్నారు. అంతేకాకుండా కేవీబీ.పురంలో వర్షపాతం ఎక్కువగా ఉదయం నమోదు అయిందని అన్నారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లో చేపలవేటకు సముద్రంలోకి వెళ్లరాదని కోరారు. ముంపునకు గురయ్యే అవకాశాలున్న గ్రామాలలో 126పునరావాస కేంద్రాలను ముందస్తు సన్నద్ధతగా ఏర్పాటు వసతి, ఆహారం, తాగునీరు వంటివి ఇబ్బందులు లేకుండా చూడాలని, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, డయాలసిస్ పేషంట్లు, విభిన్న ప్రతిభా వంతులను ముసలివాళ్ళను ప్రాధాన్యతగా అందరినీ తరలించెలా చర్యలు చేపట్టామని తెలిపారు. సచివాలయ సిబ్బంది స్థానికంగానే 24గంటలు అందుబాటులో ఉండాలన్నారు. పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి శాఖలు ప్రమాద చెరువులను, రహదారులను ముందుగానే గుర్తించి గస్తీ ఏర్పాటు, శ్యాండు బ్యాగులు అందుబాటులో ఉంచుకోవడం జరిగిందన్నారు. ఎట్టిపరిస్థితిలలోనూ మానవ, పశు ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదన్నారు. ఇప్పటికే అన్ని రేషన్‌షాపులకు నిత్యావసర వస్తువులను తరలించడం జరిగిందని, వర్షాలు తగ్గిన వెంటనే సంబంధిత అధికారులు తుపాను నష్ట అంచనాలు చేపట్టాలని అన్నారు. తుపాను సహాయకచర్యలలో భాగంగా గూడూరులో 23మంది ఎస్‌డిఆర్ఎఫ్ రెస్క్యూటీమ్, నాయుడుపేటలో 26మంది ఎన్‌డిఆర్ఎఫ్. రెస్క్యూ టీములు ఏటువంటి అవాంఛనీయ సంఘటనలనైన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ముందస్తుచర్యల్లో భాగంగా వేటకు సముద్రంలో వెళ్లిన 203మంది మత్స్యకారులను సురక్షితంగా వారి గ్రామాలకు చేరేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటివరకు జిల్లాలోని తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట, గూడూరు రెవిన్యూ డివిజినల్ అధికారులు జిల్లాలోని అన్నిమండలాల్లో తమ పరిధిలో నిరంతర పర్యవేక్షణ జరగాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్నివిధాలుగా మాండూస్‌ను ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధతతో ఉందని ప్రజలు ఈ భారీవర్షాల సమయంలో అత్యవసరం అయితే తప్ప బయట తిరగకుండా సహకరించాలని కోరారు.

మాండూస్‌'ను సమర్థవంతంగా ఎదుర్కొందాం

ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హెచ్చరికలు

బిఎన్‌కండ్రిగ, పిచ్చాటూరు: మాండూస్ తుపానుపై ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హెచ్చరికలు జారీ చేశారు. శుక్ర, శనివారాల్లో తుపాను తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. సత్యవేడు నియోజకవర్గంలోని బిఎన్‌కండ్రిగ, వరదయ్యపాలెం, సత్యవేడు, నాగలాపురం, పిచ్చాటూరు, కేవీబీపురం మండలాలకు తుపాను తీవ్రత ఎక్కువగా ఉందన్నారు. ఈ క్రమంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను దగ్గర్లో ఉన్న పాఠశాలలకు, ప్రభుత్వ హాస్టళ్లకు తరలించి వారికి ఆహార సౌకర్యం కల్పించాలన్నారు. మాండూస్ తుపానును సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే ప్రజలకు భరోసా కల్పించారు.

అప్రమత్తంగా ఉండండి: తహశీల్దార్ చంద్రశేఖర్ నాయుడు

తుపాన్ ప్రభావానికి గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బుచ్చినాయుడు కండ్రిగ మండల తహశీల్దార్ చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. ఈ తుఫాను ప్రభావం వలన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మధ్యాహ్నం నుంచే కళాశాలలకు సైతం సెలవుగా ప్రకటించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

గూడూరు : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో మాండూస్ తుపాన్ హెచ్చరికల నేపథ్యంలో గూడూరు డివిజన్ పరిధిలో ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వచ్చి ఉన్న ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీం సభ్యులను గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ కలిసి చర్చించారు.

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

చిల్లకూరు: మండల పరిధిలోని తీరాప్రాంతాలలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని చిల్లకూరి ఎంఆర్ఒ స్వర్ణ హెచ్చరించారు. అంతేకాకుండా శుక్రవారం తుఫాను కారణంగా మండలంలోని పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగినదని తెలియజేశారు. రాబోయే 24 గంటలు ప్రజలు తుఫాన్ కారణంగా జాగ్రత్తగా ఉండాలని కోరారు.

రేణిగుంట: రేణిగుంట మండలం లోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఏమైనా సమస్య ఏర్పడితే ఆ గ్రామానికి వచ్చి సేవలు అందించడానికి, సహాయ చర్యలు చేపట్టడానికి రేణిగుంట మండల "సిపిఎం పార్టీ వాలంటరీ బృందం"ప్రజలకు అండగా ఉంటామని శుక్రవారం నాడు పత్రిక ప్రకటన ద్వారా రేణిగుంట సిపిఎం మండల కమిటీ తెలిపారు.

కోటలో వర్షపాతం 53.2 శాతం నమోదు

మాండూస్ తుపాన్ ప్రభావంతో శుక్రవారం ఉదయం నుండే తీవ్ర చలిగాలులతో భారీ వర్షం పడింది. అదేవిధంగా కోట మండలంలో 53.2 శాతం వర్షం నమోదైనట్లు అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు కోట మండలంలోని అధికారులు సముద్ర తీర ప్రాంత గ్రామాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు అవగాహన కల్పించారు.

తిరుమలలో మాండూస్ తుపాన్ ప్రభావం



ప్రజాశక్తి -తిరుమల : మాండూస్ తుఫాన్ ప్రభావంతో తిరుమలలో వర్షం కురుస్తోంది. శుక్రవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షానికి భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. శ్రీవారి ఆలయ ప్రాంగణంతో పాటు పరిసరాల ప్రాంతాలు మొత్తం తడిసి ముద్దయింది. స్వామివారి దర్శనానంతరం గదులకు వెళ్ళే భక్తులు అవస్థలు పడ్డారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్నాయన హెచ్చరికలతో ముందుస్తుగా టిటిడి విజిలెన్స్ విభాగం తిరుమలకు సంబంధించిన రెండు కనుమదారిల్లో వెళ్ళే వాహనాలను అప్రమత్తం చేసింది..

విద్యుత్ శాఖ అప్రమత్తం

అంతరాయాల పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్ నియామకం

సరఫరా పునరుద్ధరణకు ప్రత్యేక బృందాలు

డివిజన్స్, సర్కిల్స్ స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు

ఏపీఎస్పీడీసీఎల్ సీఎండి కె. సంతోష రావు వెల్లడి



మాండోస్ తుపాన్ నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. తుపాను కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో సరఫరాను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. దీనికోసం సిబ్బందితో ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. సంస్థపరిధిలో అంతరాయాలను, పునరుద్ధరణ పనులను పర్యవేక్షించడానికి కార్పొరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని, చీఫ్‌జనరల్ మేనేజర్ కె.గురవయ్యను నోడల్ ఆఫీసర్‌గా నియమించినట్లు తెలిపారు. అలాగే విద్యుత్ అంతరాయాలను పర్యవేక్షించేందుకు వీలుగా డివిజన్లు, సర్కిళ్ళ స్థాయిలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. తుపాను నేపథ్యంలో సంస్థ పరిధిలో అధికారులు, సిబ్బందికి సెలవులను రద్దు చేసినట్లు తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరాను కొనసాగించేందుకు వీలుగా అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు, లైన్లు దెబ్బతిన్నట్లయితే వాటిని యుద్ధ పాతిపదికన పునరుద్ధరించేందుకు పోల్ డ్రిల్లింగ్ మెషిన్లు, క్రేన్లు, స్కై లిఫ్టర్లు, అలాగే విద్యుత్ స్తంభాలు, కండక్టర్, నియంత్రికలను, అవసరమైన ఇతర పరికరాలను మండలస్థాయిలో సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. భారీవర్షాల నేపథ్యంలో వినియోగదారులు కూడా అప్రమత్తంగా ఉండాలని, తమ సమీపంలో ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, లైన్లు తెగిపోవడం లాంటి సంఘటనలు జరిగినట్లయితే వెంటనే తమ సమీపంలోని విద్యుత్ శాఖ అధికారులకు గానీ, సిబ్బందికి గానీ లేదా టోల్-ఫ్రీ నంబరు: 1912కు గానీ సమాచారం అందించాలని కోరారు.

పుత్తూరు టౌన్: పట్టణంలోని పురపాలక సంఘంలో పరిధిలో, రూరల్ మండలం పరిధిలో అధిక గాలులు, మెరుపులు, వర్షాల వల్ల ఏవైనా విద్యుత్ తీగలు తెగి లేదా స్తంబాలు విరిగి పడే ప్రమాదం ఉందని, అలాంటి తీగల్లో విద్యుత్ ఉండే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని పుత్తూరు విద్యుత్ శాఖ ఏఈ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటివి మీ దృష్టికి వచ్చిన వెంటనే మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. నేలమీద లేదా వేలాడుతున్న విద్యుత్ తీగలను, విద్యుత్ పరికరాలను తాకడం కానీ, తొలగించే ప్రయత్నం గానీ చేయకూడదని, అలాంటివి మీ దృష్టికి వచ్చిన వెంటనే సమీప విద్యుత్ కార్యాలయానికి గాని, విద్యుత్ కార్యాలయం సెల్ నం: 94408 11805 తెలియజేయాలని తెలిపారు.

32 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి - తిరుపతి(మంగళం), యర్రావారిపాలెం: శేషాచలం అటవీ పరిధిలోని తలకోన దక్షిణ అటవీ భూభాగం, అలిపిరి అటవీ బీటు పరిధిలలో 32 ఎర్రచందనం దుంగలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి ఆదేశాల మేరకు రిజర్వు ఇన్‌స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డికి ఆధీనంలోని బృందాలు గురువారం శేషాచలం అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. ఆర్ఎస్ఐ లింగాధర్ బృందం భాకరాపేట రేంజి, నెరబైలు సెక్షన్ తలకోన దక్షిణ ఫారెస్టులో కూంబింగ్ చేపట్టింది. వీరు యర్రావారిపాలెం మునెద్దుల మడుగు చేరుకోగా అక్కడ కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళ్తుండగా వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేశారు. దీంతో స్మగ్లర్లు దుంగలు పడేసి చీకట్లో పారిపోయారు. ఈ సంఘటనలో 21ఎర్రచందనం దుంగలు లభించాయి. అదే విధంగా ఆర్ఎస్ఐ విశ్వనాథ్ బృందం తిరుమల చేరుకుని, అక్కడ నుంచి తిరుపతి డౌన్ ఘాట్ రోడ్డు వైపు కూంబింగ్ చేపట్టారు. అలిపిరి అటవీ పరిధిలోని తిమ్మినాయుడు పాలెం సెక్షన్ సన్నరాళ్ల మిట్ల ప్రాంతంలో కొందరు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరు దూరం నుంచి టార్చ్‌లైట్ వెలుగులు చూసి దుంగలు పడేసి పారి పోయారు. అక్కడ 11ఎర్రచందనం దుంగలు లభ్యమయ్యాయి. మొత్తం 32ఎర్రచందనం దుంగలను టాస్క్‌ఫోర్సు పోలీసు స్టేషన్‌కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు. ఇవి 987 కిలోలు ఉండగా, వీటి విలువ సుమారు రూ.50లక్షలు ఉంటుందని ఎస్పీ తెలిపారు. పారిపోయిన వ్యక్తుల కోసం గాలింపులు చేపట్టినట్లు తెలిపారు.



స్వాధీనం చేసుకున్న దుంగలను చూపుతున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

14, 15 తేదీల్లో 'లేపాక్షి' పై జాతీయ సదస్సు : మైనాస్వామి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రఖ్యాతి గాంచిన లేపాక్షి వీరభద్రాలయ కట్టడాలు, శిల్పకళ, తైలవర్ణచిత్రాలకు ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితా (యునెస్కో గుర్తింపు)లో శాశ్వతంగా చోటు దక్కడం కోసం ఈ నెల 14, 15 తేదీలలో లేపాక్షిలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్టు చరిత్రకారులు, సదస్సు సంచాలకులు మైనాస్వామి తెలిపారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2 రోజుల పాటు జాతీయ సదస్సు లేపాక్షి వీరభద్రాలయ వైభవానికి యునెస్కో శాశ్వత గుర్తింపు ఆవశ్యకత అనే ప్రధాన అంశంపై జరుగుతుందన్నారు. పరిశోధకులు తమ పరిశోధనలను తెలుగు - ఇంగ్లీషు భాషల్లో ఏ4 సైజులో 4 పేజీలకు మించకుండా పరిశోధనా పత్రాలు ఉండేలా పంపాలన్నారు. దేశంలోని పర్యాటకరంగ నిపుణులు, చరిత్రకారులు, పర్యాటక పాత్రికే యులు, రచయితలు, పురావస్తు పరిశోధకులు, విద్యార్థినీ విద్యార్థులు సుమారు 300 మంది సదస్సులో పాల్గొంటారన్నారు. పరిశోధన పత్రాలను సమర్పించే వారికి ప్రశంసాపత్రాలను అంది స్తామన్నారు. మరిన్ని వివరాలకు 9502659119ను సంప్రదించాలన్నారు. శ్రీకృష్ణదేవరయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ఆచార్య గుండ్లూరు బాలసుబ్రహ్మణ్యం కార్యనిర్వహణ కార్యదర్శిగా, కాకతీయ విశ్వవిద్యాలయం చరిత్ర, పర్యాటక విభాగాధిపతి ఆచార్య కొక్కొండ విజయబాబు సహ కార్యనిర్వహణ కార్యదర్శిగా, వ్యవహరిస్తారన్నారు.

వరిధాన్యం సేకరణకు సమాయత్తం కావాలి: జేసీ బాలాజీ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: వరిధాన్య సేకరణ సమాయాత్త ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జాయింట్ కల్లెక్టర్లు డీకే బాలాజీ ఆదేశించారు. శుక్రవారం స్థానిక జేసీ సమావేశ మందిరంలో అగ్రికల్చర్ అధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్ (మార్కెటింగ్), జిల్లా సివిల్ సప్లైస్ మేనేజరు సుమతి, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రసాద్, ఏఎస్ఓ చంద్రిక, సీఎంఆర్ రైస్ మిల్లర్లు, వరి రవాణా కాంట్రాక్టర్లతో సమావేశంతో సమావేశం నిర్వహించారు. జేసీ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్య కోత డిసెంబర్ మాసం చివరిలో మొదలవుతుంది కాబట్టి వరిధాన్య సేకరణకు పూర్తిగా సమాయాత్తం అవ్వాలని సంబంధిత అధికారులకు, మిల్లర్లకు, రవాణా కాంట్రాక్టర్లకు తగిన సూచనలు సలహాలు ఇస్తూ జిల్లా అగ్రికల్చర్ అధికారిని ధాన్య సేకరణకి అవసరమైన ఈ క్రాప్ ద్వారా రైతుల పంట వివరాలని వీలయినంత త్వరగా నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.



మిల్లర్లతో సమావేశమైన జేసీ డీకే బాలాజీ

విభిన్న ప్రతిభావంతులు అధైర్యపడొద్దు

విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాలలో రానిస్తున్నారని, వివిధ హోదాలలో ఉంటూ ప్రతిభ కనబరుస్తున్నారని అధైర్యపడరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక రాస్ కార్యాలయంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు 2022 జేసీ అధ్యక్షతన జరిగింది. అర్హత గల వారికి ల్యాప్ ట్యాప్‌లు 3, టచ్‌ఫోన్‌లు 4, రూ. లక్షా 80 వేల విలువ గల పరికరాలను పంపిణీ చేసారు. విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖాధికారి శ్రీనివాస్, పి.డి.డి.ఆర్.డి.ఏ జ్యోతి, డిప్యూటి ఈ.ఓ ఆనంద రెడ్డి, రాస్ జనరల్ సెక్రటరీ వెంకట రత్నం, ఆర్.సి.పురం ఎం.పి.టి.సి.రాజేష్, విభిన్న ప్రతిభావంతులు వారి సహాయకులు పాల్గొన్నారు.

కాటేస్తే కందిపోవాల్సిందే

- **దోమల కర్మాగారాలుగా పల్లెలు**
- **పెరుగుతున్న మలేరియా, డెంగ్యూ కేసులు**
- **పట్టించుకోని అధికారగణం**

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి
మారుతున్న కాలానుగుణంగా దోమలు కూడా అప్డేటైపోయిన ట్లున్నాయ్..! కాటేస్తే చనిపోతామన్న పద్ధతిని మార్చి..కుడితే కందిపోవయేలా చేస్తున్నాయ్..! సాధారణంగా మనిషిని దోమ కుడితే నొప్పి తెలుస్తుంది..ఆ మరుక్షణమే దానికి చావు మూడుతుంది..కానీ ఇప్పుడవి తెలివి మీరిపోయాయి. అసలు కుట్టిన సంగతే తెలియడం లేదు. కాసేపటికి దురదలు పుట్టడం..ఆ కాసేపటికే పెద్ద పెద్ద దద్దుర్లు రావడంతో జనాలు వామ్మో..వాయ్యో అంటున్నారు. అసలు దోమలు కుట్టడం వల్లే దద్దుర్లు వస్తున్నాయా..? లేక విష పురుగుల కాటుకు ఇలా జరుగుతోందా..? అన్న అనుమానాలను జనాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం దోమల్లో విష తీవ్రత ఎక్కువగా ఉండటం వల్లే ఇలా జరుగుతోందని జనాలంటున్నారు. మురికి వాడల్లో, పల్లెల్లో దోమల నివారణా చర్యలు చేపట్టి నెలలు గడిచిపోతుండటంతో వాటి వృద్ధి గణనీయంగా పెరుగుతోందన్న విమర్శలు వస్తున్నాయి.



దెబ్బతిన్న పారిశుధ్యం

●దోమల కర్మాగారాలుగా పల్లెలు

కురుస్తున్న వర్షాలతో పాటు గతంలో కురిసిన వర్షాల కారణంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం వ్యాప్తంగా పల్లెలు, పట్టణాల్లో పారిశుధ్యం లోపించింది. మురుగునీటి నిల్వలు పేరుకుపోవడంతో దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలేలా చేస్తున్నాయి. పారిశుధ్యం మెరుగుకు, రోగాల నివారణకు చర్యలు చేపట్టాల్సిన అధికారగణం మొక్కుబడిగా పనిచేస్తోంది. 'రాపిడ్ రెస్పాన్స్ ఫోర్స్' ఉందో లేదో తెలియడం లేదు. అధికారులు ఇప్పటి వరకు దోమలపై యుద్ధం ప్రకటించలేదు. ఫలితంగా దోమలు జనాలకు నిద్రపట్టనీయడం లేదు. పగలూ, రాత్రి అన్న తేడా లేకుండా కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. దోమ కాటు వల్ల చాలా మంది దురదలు, దద్దుర్లతో బాధపడుతున్నారు. పల్లెల్లో దోమల లార్వాలను నిర్మూలనం చేసేందుకు అధికార యంత్రాంగం మలాథియాన్, ఆయిల్ బాల్స్, వేస్ట్ ఆయిల్ స్ప్రే చేయించిన పాపాన పోలేదు. కనీసం ఫాగింగ్ కూడా చేయడం లేదన్న విమర్శలు ఉన్నాయి. శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కూడా ఇందుకు మినహాయింపు కాదు. పారిశుధ్యం, దోమల నివారణకు తగినన్ని నిధులు లేకనే మిన్నకుండిపోతున్నామని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు బాహాటంగానే చెబుతుండటం బాధాకరం.

పెరుగుతున్న మలేరియా, డెంగ్యూ కేసులు


పారిశుధ్య లోపం ప్రజలకు శాపంగా మారుతోంది. ఒక పక్క దోమ కాటుకు, మరో పక్క పారిశుధ్య లోపంతో జనాలు జ్వరా లతో అల్లా డుతున్నారు. ముఖ్యం గా దోమ కాటుకు మలేరియా, డెంగ్యూ లాంటి విష జ్వరాలు ప్రబలి ప్రజలు మంచాన పడుతు న్నారు. ప్రైవేటు ఆసుపత్రుల కు వేలకు వేలు ధారపోస్తు న్నారు. ఇటీవల విషజ్వరంతో పట్టణం లోని 4వ వార్డు నక్క హరిజనవాడకు చెందిన రమేష్(44) మృతి చెందాడు. అదేవిధంగా తొట్టంబేడు మండలం లోని బోనుపల్లి గ్రామానికి చెందిన భూదేవి(35) అనే మహిళకు మలేరియా, డెంగ్యూ పాజిటివ్ అని తేలడంతో ఆమె తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పల్లెల్లో, మురికి వాడల్లో ఇలా విష జ్వరాలు విజృంభిస్తున్నా వైద్య సిబ్బంది నివేదికల్లో అంతా బాగానే ఉందని చెప్పడం బాధాకరం. అంతే కాకుండా ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్ర పరచకపోవడం, పైపులైన్ లీకేజీల కారణంగా తాగునీరు కలుషితమై టైఫాయిడ్, డయేరియా లాంటి వ్యాధులు కూడా ప్రజల్ని పట్టిపీడిసు న్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పల్లెల్లో, మురికి వాడల్లో పారిశుధ్యం మెరుగు పరిచి దోమలు, వ్యాధుల నివారణకు సత్వరమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.



మృతుడు రమేష్ ఫైల్ ఫొటో

మల్టీలెవల్ కార్‌పార్కింగ్ ఎంతో ఉపయోగకరం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి ప్రజలకు, యాత్రికులకు కొత్తగా నిర్మిస్తున్న మల్టీ లెవల్ కార్ పార్కింగ్ భవనం ఎంతో ఉపయోగకరంగా వుంటుందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి రైల్వే స్టేషన్ పార్శిల్ ఆఫీస్ ఎదురుగా వున్న తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఖాళీ స్థలంలో శుక్ర వారం మల్టీ లెవల్ కార్ పార్కింగ్ భవన నిర్మాణానికి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ తిరుపతి నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో నిర్మిస్తున్న ఈ మల్టీ లెవల్ కార్ పార్కింగులో సుమారు 240 కార్లు, 160 ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా నిర్మించడం వలన ఇటు బస్టాండ్, రైల్వే స్టేషన్‌కు వెళ్లె వాహనదారులకు అటు గోవిందరాజస్వామి గుడికి వెళ్లే యాత్రి కులకు చాలా ఉపయోగకరంగా వుంటుంద న్నారు. అంతేకాకుండా యాత్రికులకు, స్థానికు లకు ఉపయోగకరంగా వుండే రెండు మల్టీప్లెక్స్ థియేటర్లు, వాణిజ్య సముదాయాలు, రెస్టారెంట్లు వుండేలా నిర్మించడం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలిలు మాట్లాడుతూ 50 కోట్లతో మునిసిపల్ కార్పొరేషన్ స్థలంలో, స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నిధులతో ఏడు అంతస్తులతో నిర్మిస్తున్న ఈ బహుళ అంతస్తుల పార్కింగ్ భవనం తిరుపతికి ప్రత్యేక అకర్షణగా నిలుస్తుందన్నారు. తిరుపతి ప్రజలకు, యాత్రీకులకు సంపూర్ణంగా ఉపయోగపడుతూ, ఇటు మునిసిపల్ కార్పొ రేషన్‌కి ప్రత్యేక ఆదాయ వనరుగా నిలుస్తుందన్నారు. 18 నెలల కాల వ్యవధిలో ఈ మల్టీలెవల్ కార్ పార్కింగ్ భవనం పూర్తి చేయడం జరుగుతుందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తాజీన్ వంశీ, రామస్వామి వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, ఎంఈ చంద్రశేఖర్, స్మార్ట్ సిటీ సిబ్బంది రాజశేఖర్, శ్యామ్, సాయి, వైసిపి నాయకులు తాళ్ళూరి ప్రసాద్, దేవదానం, రాజేంద్ర పాల్గొన్నారు.



మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ పూజ చేస్తున్న ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి మేయర్ శిరీష కమిషనర్ అనుపమ అంజలి

వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

అదనపు కమిషనర్ సునీత

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: తిరుపతి నగరపాలక సంస్థ సచివాలయం పరిధిలో 77 వాలంటీర్ల పోస్టులు ఖాళీగా వున్నాయని, అర్హులైన వారు ఈ నెల 13వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ సునీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. అర్హతలు గురించి తెలియజేస్తూ దరఖాస్తుదారులు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నివాసితులై 10 పాసై వుండాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వాలంటీర్ల సంఖ్యలో 50 శాతం మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు.

దరఖాస్తులను ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన వాలంటీర్‌కు నెలకు రూ.5వేలు గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

12న శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల కోటా విడుదల

ప్రజాశక్తి- తిరుమల: 2023 జనవరి నెలకు సంబంధించిన తిరుమల శ్రీవారి ఆర్జిత సేవాటికెట్ల కోటాను డిసెంబర్ 12న మధ్యాహ్నం 3గంటలకు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. అదేవిధంగా, 2023 జనవరి నెలకు సంబంధించి మరికొన్ని ఆర్జితసేవ టికెట్లకు ఆన్‌లైన్ లక్కీడిప్ నమోదు ప్రక్రియ డిసెంబర్ 12న ఉదయం 10 గంటల నుండి డిసెంబరు 14న ఉదయం 10 గంటల వరకు ఉంటుంది. ఆ తరువాత లక్కీడిప్‌లో టికెట్లు కేటాయిస్తారు. భక్తులు ఈ విషయాలను గుర్తించి శ్రీవారి ఆర్జిత సేవలను బుక్ చేసుకోవాలని కోరారు.

బర్డ్‌లో ఒకేరోజు ఏడుగురు చిన్నారులకు

గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు

బెంగళూరు నుండి వైద్యనిపుణులు




ప్రజాశక్తి- తిరుపతి సిటీ: టిటిడికి చెందిన బర్డ్ ఆసుపత్రిలో ఒకేరోజు ఏడుగురు చిన్నారులకు విజయవంతంగా గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఇందుకుగాను వైద్యబందానికి టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి అభినందనలు తెలియజేశారు. శస్త్రచికిత్సలు చేసిన ఏడుగురు చిన్నారులను శుక్రవారం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా డిశ్చార్జి చేసినట్లు బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లె రెడ్డెప్పరెడ్డి తెలిపారు. ఆసుపత్రిలో ఈఏడాది సెప్టెంబరులో గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు ప్రారంభించారు. ఇప్పటివరకు 20మంది చిన్నారులకు విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించారు. ఇందులోభాగంగా లోహిత(6 నెలలు), తన్విష్ (9 నెలలు), నాగహేమ(9 నెలలు), నాగలక్ష్మి (ఒక సంవత్సరం), రేఖ(2 సంవత్సరాలు), జాహ్నవి(3 సంవత్సరాలు), నవీన్(12 సంవత్సరాలు) అనే చిన్నారులు డిసెంబరు 5న శస్త్రచికిత్సల కోసం ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. డిసెంబరు 7న వీరికి గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు చేశారు. వీరిలో ఇద్దరికి మాత్రం పెదవికి, అంగిలికి (నోటిలోపల) రెండింటికీ శస్త్రచికిత్సలు చేశారు. శుక్రవారం డిశ్చార్జి చేశారు. బెంగళూరుకు చెందిన విజిటింగ్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రీతమ్‌శెట్టి, డాక్టర్ దీపేష్ ఎన్.రావు, బర్డ్ ఆసుపత్రి ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ఝాన్సీ కలిసి ఈశస్త్రచికిత్సలు చేశారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన చిన్నారులకు ఈ ఆసుపత్రి ఒక వరం లాంటిదని, మరింత మంది నిరుపేదలు ఈ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లె రెడ్డెప్పరెడ్డి కోరారు.

'రియల్‌మీ' 10 ప్రో సిరీస్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: అత్యంత విశ్వసనీయమైన టెక్ బ్రాండ్ రియల్‌మీ తన సరికొత్త యూత్ ఫ్లాగ్‌షిప్ స్మార్ట్‌ఫోన్‌లు రియల్‌మీ 10 ప్రో ప్లస్ 5జీ, రియల్‌మీ 10 ప్రో 5జీలను పరిచయం చేసినట్లు రియల్‌మీ ఇండియా వీపీ, సీఈవో, ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్ మాధవ్ షేఠ్ ఓ ప్రకటనలో తెలిపారు. రియల్‌మీ 10 ప్రో సిరీస్ 5జీ అద్భుతమైన డిస్‌ప్లే, ఫ్లాగ్‌షిప్ కెమెరా, పార్ ఎక్సలెన్స్ పనితీరును అందించడానికి శక్తివంతమైన 5జీ ప్రాసెసర్లు, రియల్‌మీ యూఐ 4.0 అవుట్ ఆఫ్ ది బాక్స్‌ని తీసుకురావడంతో పాటు ఎక్సలెన్స్‌తో రూపొందించబడిందన్నారు. తాజా జోడింపుతో రియల్‌మీ మరోసారి వినియోగదారులకు లీప్-ఫార్వర్డ్ ఆల్-ఇంపాస్సింగ్ అనుభవాన్ని అందిస్తోందన్నారు. మిడ్-టు-హై-ఎండ్ సెగ్మెంట్‌లో తన ఉనికిని కూడా పెంచుతోందని పేర్కొన్నారు. లీప్-ఫార్వర్డ్ టెక్నాలజీ ద్వారా యువతకు సాధికారత కల్పించాలనే మా నిబద్ధతతో ప్రతి నెంబర్ సిరీస్ ఉత్పత్తితో కనీసం ఒక లీప్-ఫార్వర్డ్ ఫీచర్‌ను అందిస్తున్నామని తెలిపారు. రియల్‌మీ 10 ప్రో సిరీస్ 5జీతో, నంబర్ సిరీస్‌కి మరిన్ని మార్కెట్-నిర్వచించే ఫీచర్‌లను తీసుకురావడం వినియోగదారుల కోసం ఫీచర్‌లలో నిర్దిష్ట స్థాయి ప్రీమియంను తీసుకురావడం మా లక్ష్యం అన్నారు.

'పేదల కల తీర్చేది జగనన్నే'



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : రాష్ట్రంలోని పేదల కలలు నెరవేర్చేది రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డేనని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన పట్టణంలోని 13వ వార్డుకు చెందిన పేదలకు ఇంటి నివేశ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 13వ వార్డు చెందిన 13 నిరుపేద కుటుంబాలు వారు గత 30 ఏళ్లుగా తమకు ఇంటి ప్రభుత్వ పత్రాలు అందజేయాలని పాలకులను అభ్యర్థిస్తున్నారని, అయినా వారు పట్టించుకోలేదని విమర్శించారు. తాను ఎమ్మెల్యే అయ్యాక ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ పేదలకు ఇంటి నివేశ ప్రభుత్వ పత్రాలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. తహశీల్దార్ జరీనా, బియ్యపు పవిత్రా రెడ్డి, నెమలి పార్థసారథి, అట్ల రమేష్, రవి, భక్తవత్సలం, మనోహర్ అలాగే తహశీల్దార్ బేగం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గూటికి కాసరం, వజ్రం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : బీజేపీ పట్టణ అధ్యక్షుడు, కాసరం రమేష్, కార్యదర్శి వజ్రం కిషోర్‌లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం హైదరాబాదులో ఉన్న బొజ్జల నివాసంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి సుధీర్ రెడ్డి, బృందమ్మ సమక్షంలో వీరు టిడిపి కండువా కప్పుకోవడం గమనార్హం. రాబోయే రోజుల్లో టీడీపీ అభివృద్ధికి క్రమశిక్షణతో పనిచేయాలని బొజ్జల సుధీర్ రెడ్డి సూచించారు. రాబోయే ఎన్నికలలో బొజ్జల సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడానికి క్రమశిక్షణతో పని చేస్తామని కాసరం రమేష్, కిషోర్‌లు తెలియజేశారు. పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి దశరదాచారి, కంఠా రమేష్ పాల్గొన్నారు.

'వైసీపీది రంగుల రాజకీయం'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ యాత్రకు వినియోగించనున్న వారాహి వాహనం రంగులపై, వైసీపీ చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమనీ, రంగుల రాజకీయం చేసేది వాళ్లేనని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. హైకోర్టులో లెక్కకు మించి మొట్టికాయలు వేయించుకున్న వారు కూడా నిబంధనల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. వారాహి వాహనం నిబంధనలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటోందనీ, జనసేనాని నిబంధనలకు లోబడి నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు ఇష్టానుసారం ప్రజల డబ్బుతో వైసీపీ రంగులు వేసుకునే వారు కూడా రంగులపై విమర్శ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

సీఎస్‌ను కలిసిన పీఆర్‌డీఈఏ రాష్ట్ర నాయకులు



ప్రజాశక్తి-గూడూరు రూరల్: ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ డిప్లొమో ఇంజనీర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, గౌరవాధ్యక్షులు కే.రవీంద్ర, షేక్. రియాజ్ అహ్మద్‌లు శుక్రవారం రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు దేవతా ప్రతిమను అందించి శుభాకాంక్షలు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖలో డిప్లొమో ఇంజనీర్ల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సీఎస్ జవహర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. పలువురు అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ రత్న ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంబాబు, జాయింట్ సెక్రటరీ రామరాజు, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళా చైతన్యంపై అవగాహన



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళాశాల విద్యాశాఖ స్త్రీలపై జరుగుతున్న హింసలపై పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన ర్యాలీ శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో గత రెండు వారాలుగా మహిళలపై స్త్రీ సాధికారిత, భారత రాజ్యాంగం పురుషులతో పాటు స్త్రీలకు సమాన హక్కులను కల్పించాలని అన్నారు. విద్యాసంస్థల్లో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో మహిళలకు రక్షణ కల్పించాలని తెలిపారు. గత వారం పైగా కళాశాలలో స్త్రీ పురుషుల సమానత్వ గృహహింస లైంగిక వివక్షత బాల్య వివాహాలు బాలికలపై లైంగిక హింస మహిళలపై అగాయిత్యాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల వయస్సునించే స్త్రీలకు గౌరవించడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. కళాశాల సాధికారత విభాగ కన్వీనర్ శ్రీదేవి, కే.రాధిక, స్వాతి, కోటేశ్వరయ్య, గంగయ్య, అధ్యాపకులు కళాశాల విద్యార్థినిలు విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ లోకదాలత్‌ను విజయవంతం చేయండి

సీనయర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ప్రభుత్వం నిర్వహిస్తున్న ఫిబ్రవరి 11న జరగబోవు జాతీయ లోక్ అదాలత్‌ను అందరూ కలిసి కట్టుగా విజయవంతం చేయాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. శుక్రవారం పుత్తూరు కోర్ట్ ఆవరణంలో న్యాయవాదులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక సంఖ్యలో సివిల్ కేసులు క్రిమినల్ కేసులు 11వ తేదీన జరుగు జాతీయ లోకదాలత్‌లో, రాజీ మార్గంలో కేసులు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. దీని ద్వారా సమయం ధనం ఆదా అవుతుందన్నారు. ఈ విషయాన్ని కక్షిదారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి లీలా శ్యాంసుందరి. అదనపు జూనియర్ సివిల్ జడ్జి, గోపాలకృష్ణ, న్యాయవాదులు సంఘ కార్యదర్శి మురుగేషన్ రెడ్డి, న్యాయవాదులు పురుషోత్తం, సంజీవి, కేజీ ప్రభాకర్, ఉదయ్ కుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు .

ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

ప్రజాశక్తి-తొట్టంబేడు : మండలంలోని పెద్ద కన్నలి గ్రామంలో శుక్రవారం రాస్ ఆధ్వర్యంలో టాటా ట్రస్ట్ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించింది. వైస్ ఎంపీపీ కన్నలి మల్లికమ్మ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాస్ సంస్థ, టాటా ట్రస్ట్ వారి సహకారంతో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఉచితంగా వైద్యసేవలను అందించడం మంచి విషయం అన్నారు. అనంతరం నోటి క్యాన్సర్, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, బిపి, హెపటైటిస్, షుగర్‌లకు సంబంధించిన పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. టాటా ట్రస్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ హేమంత్, వినిత, మెహతాజ్, అమ్ములు, శివ, చైతన్య, మధు సూదన్, రాస్ ప్రాజెక్ట్ సిబ్బంది సుబ్బారావు, మురళీకృష్ణ, మునిబాబు పాల్గొన్నారు.

పంచాయతీల్లో మంజూరైన..

అభివృద్ధి పనులు తక్షణం పూర్తి చేయాలి

ఎంపీపీ మోహిత్ రెడ్డి



ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి గ్రామీణ పంచాయతీలలో మంజూరైన అభివృద్ధి పనులు తక్షణం పూర్తి చేయాలని ఎంపీపీ మోహిత్ రెడ్డి అధికారులను సూచించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనెట్ హాల్లో శుక్రవారం అధికారులు, పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మోహిత్ రెడ్డి వివిధ అంశాలపై శాఖల వారీగా మండల సర్వసభ్య సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో కొత్తగా మంజూరైన అభివృద్ధి పనులు తక్షణం ఆయా పంచాయతీ ప్రజా ప్రతినిధులకు తెలియ జేయాలని సూచించారు. మండల పరిధిలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరించాలని కొందరు సర్పంచ్‌లు కితాబు ఇచ్చారు. కాని, కొందరు ఆకతాయిలు అల్లర్లు చేస్తూ, గొడవలకు కారణమవుతున్నారని తెలిపారు. లింగేశ్వర నగర్, తిరుచానూరు, అలిపిరి, ఎంఆర్‌పల్లి పరిధిలో వాహన చోరీలు జరుగుతున్నాయని తెలియ జేశారు. నిరంతరంగా పెట్రోలింగ్ ఉండేలా చర్యలు చేపడతామని పోలీస్ అధికారులు తెలిపారు. భద్రత దృష్ట్యా రూరల్ మండల పరిధిలో సీసీ కెమెరా వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపడతామని, అందుకు సిద్ధం చేయాలని ఎంపీపీ అధికారులను సూచించారు. గ్రామ కంఠం ధృవపత్రం జారీ అంశంలో నెలకొన్న సందిగ్ధత మండల సర్వసభ్య సమావేశంలో తొలగింది. వీఆర్వో, పంచాయతీ సెక్రటరీ, గ్రామ సర్వేయర్ సంయుక్తంగా ధృవపత్రం జారీ చేయుచ్చని, దీని ఆధారంగా ప్రభుత్వ జీవో అనుసరణీయం గ్రామ కంఠం రిజిస్ట్రేషన్ చేయవచ్చునని స్పష్టం చేశారు. తుపాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే, ఎంపీపీ సూచించారు. విద్యుత్ స్తంభాలు తాకవద్దని, ట్రాన్స్‌ఫార్మర్ ల వద్దకు వెళ్లవద్దని తెలియ జేశారు. అత్యవసర పరిస్థితులను అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. పంచాయతీ పరిధిలో మూడు మార్లు రేషన్ వెనక్కు వెళ్లిపోయింద న్నారు. చిన్న పిల్లలకు, గర్భిణులకు అందించాల్సిన పోషకాలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరకు ఆమెపై పలు కేసులు ఉన్నట్లు తెలియజేశారు. దీనిపై స్పందించిన ఎంపీపీ మోహిత్ రెడ్డి, ఎంపీడీఓ స్వయంగా పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ విడదల మాధవ రెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, ఎంపీడీఓ వెంకట నారాయణ, మండల రెవెన్యూ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



అధ్యాపకులు బోధనా నైపుణ్యం పెంపొందించుకోవాలి

ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు ఆచార్య రామ్మోహన్ రావు



ప్రజాశక్తి - క్యాంపస్ : విశ్వవిద్యాలయాలలోని ఆచార్యులు ప్రస్తుత తరహా కు అనుగుణంగా బోధన నైపుణ్య పద్ధతులను, సరళిని మార్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు ఆచార్య రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైర్ ఎడ్యుకేషన్, ఎడ్యుకేషనల్ మీడియా సెంటర్ ఫర్ ఏషియా సంయుక్తంగా నిర్వహిస్తున్న 21 సెంచరీ స్కిల్స్ అండ్ టీచింగ్ మెథడాలజీస్ పైన ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఈ నెల ఏడవ తేదీ నుండి 10వ తేదీ వరకు జరగనున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం శుక్ర వారం సావేరి సెమినార్ హాలులో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య దువ్వూరు జమున ముఖ్య అతిథిగా విచ్చేసి 21 సెంచరీలో ఉన్న విద్యార్థులకి కావలసిన విధంగా ఎప్పటికప్పుడు మన నైపుణ్యాలను తీర్చిదిద్దుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైర్ ఎడ్యుకేషన్ వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ రామ్మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు టీచర్ నైపుణ్యాల పైన ఆధారపడి ఉంటుందన్నారు. ఆధునిక కాలానికి, జాబ్ మార్కెట్ డిమాండ్‌కి అనుగుణంగా టీచింగ్ టెక్నాలజీలలో మార్పులు తీసుకు రావాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి కార్పొరేట్ మాస్టర్ ట్రైనర్ డాక్టర్ దినకర్ రెడ్డి రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసి అడ్వాన్స్ టీచింగ్ టెక్నిక్స్, మెథడ్స్ ప్రొఫెషనల్ ఎథిక్స్, క్రియేటివిటీ, పంచతంత్రం సక్సెస్ మోడల్స్ పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ విజయలక్ష్మి డీన్ ఇంటర్నేషనల్ రిలేషన్స్, ప్రొఫెసర్ నిర్మల అసోసియేట్ డీన్,, ప్రొఫెసర్. ఆర్. ఉష, డాక్టర్ ఎన్ రజిని, డాక్టర్ జయ మాధురి, డాక్టర్ ఎల్లారెడ్డి కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు.

రైతులను ఆదుకోవడానికే ఆర్బీకేలు

వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జెడ్పిటిసి



ప్రజాశక్తి -సత్యవేడు: రైతులను అన్ని విధాలుగా ఆదుకోవడానికే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు జెడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మడలి ఛైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయ సలహా మడలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్న ఉద్దేశంతో ప్రతి సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు వంటివి రైతు ధరలపై అందిస్తున్నామన్నారు. దీంతోపాటు రైతులకు అవసరమైన వ్యవసాయ సలహాలు సూచన కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రైతుమిత్ర గ్రూపులకే కాక వ్యక్తిగతంగా కూడా రైతులకు వ్యవసాయ పనిముట్లు, యాంత్రికరణ పరికరాలు అందించాలని ఆయన కోరారు. వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో హార్టికల్చర్, మత్స్యశాఖ,మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు గైర్హాజరు కావడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకనైనా వ్యవసాయ సలహా మండల్లో సభ్యులైన అందరూ సక్రమంగా హాజరయ్యాలా చూడాలని వ్యవసాయ అధికారులను కోరారు. వ్యవసాయ ఏవో మురళి మాట్లాడుతూ ప్రతి రైతు పంట సాగుకు సంబంధించి ఈ క్రాపు నమోదు చేయించాలన్నారు. అనంతరం పలు రైతులు పలు సమస్యలను లేవనెత్తారు. పంటలకు అడవి పందుల బెడద ఎక్కువైందని దాసుకుప్పం సర్పంచ్ రవి రెడ్డి విన్నవించారు. దీనినుంచి పంటను కాపాడడానికి సోలార్ కంచెను నిర్మించడానికి సబ్సిడీపై మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ సలహా మండల సభ్యులలో రైతులు అధికంగా ఉండేటట్టు చూడాలని చిన్న ఈటిపాకం సర్పంచ్ గోవింద్ స్వామి కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు గోవింద్ స్వామి,సర్పంచ్ రూబెన్, వైఎస్ఆర్సిపి నేతలు రమణ, సన్నాసయ్య, సంజీవరెడ్డి, కనకరాజు, శ్రీరాములు రెడ్డి, ఎంపీడీవో బాలగణేషన్, వెటర్నరీ అసిస్టెంట్ సుందరం తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా మార్గ్ చిన్మయ విద్యాలయ వార్షికోత్సవం



సభలో మాట్లాడుతున్న అతిధులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మార్గ్ చిన్మయ విద్యాలయ 10వ వార్షికోత్సవం మహతి కళా క్షేత్రంలో శుక్రవారం అట్టహాసంగా జరిగింది. ఈ వార్షికోత్సవానికి స్వామి మిత్రానందజి, చక్రపాణి రిటైర్డ్ ఐఎఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మిత్రానందజి మాట్లాడుతూ ఉన్నత విలువలతో కూడిన విద్య ద్వారానే ఉన్నత స్థానాలను చేరుకోవచ్చన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన కర్తవ్యం నెరవేర్చడం ద్వారా ఇటు తల్లిదండ్రులకు అటు దేశానికి మేలు చేయడం జరుగుతుందన్నారు. పాఠశాల చైర్‌పర్సన్ గీర్వాణీ మాట్లాడుతూ నేటి విద్యా విధానాన్ని విద్యార్థులకు వివరించారు. రిటైర్డ్ ఐఎఎస్ చక్రపాణి మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మికతో కూడిన విద్యావిధానం, ఒత్తిడి లేని విద్యను విద్యార్థులు అందించడంతో చిన్మయ విద్యాలయం ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనిపించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు. కరస్పాండెంట్ గీతా మీనన్, ప్రిన్సిపాల్ నీలిమ, డైరెక్టర్లు నంబియార్, సత్యమూర్తి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టభద్రులపై పగెందుకో: ఉమేష్ రావు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శాసన మండలికి చెందిన ఆయా నియోజకవర్గాలలో ఓటు నమోదుకు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకున్న పట్టభద్రులపై వైసిపి ప్రభుత్వానికి పగెందుకని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. రాజ్యాంగ పరంగా సంక్రమించిన సామాజిక బాధ్యతను నెరవేర్చుకోవడానికి ముందుకు వచ్చే పట్టభద్రుల పట్ల బూత్ స్థాయి అధికారులు ఇబ్బంది పెట్టేలా వ్యవహరించడం చట్టవిరుద్ధం, అనైతికమని ఆగ్రహం చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన కోసం సంబంధిత దరఖాస్తుదారుల వద్దకు వెళ్ళి, వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు సరిచూసుకొని ఓటు నమోదుకు సిఫారసు చేయడం బూత్ లెవెల్ అధికారుల భాధ్యత. కానీ శ్రీకాళహస్తి పట్టణ పరిధిలోని ఎన్నికల అధికారులు పరిశీలనకు వచ్చిన సందర్భంలో సంబంధిత దరఖాస్తుదారులకు చెందిన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, ఫొటోలను ఇమ్మని నిబంధనలకు విరుద్ధంగా డిమాండ్ చేయడం, ఇవ్వనివారికి చెందిన ఓటు దరఖాస్తులను తిరస్కరించడం రాజ్యాంగాన్ని అవమా నించడమే అని ఉమేష్ ఆరోపించారు. రెండవ విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ముందుకు వచ్చే పట్టభద్రుల దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, ఓటు నమోదుకు సిఫారసు చేయాలని ఉమేష్ డిమాండ్ చేశారు.



బిటిఎలో నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కోట : మండలంలోని బిటిఎ నూతన మండల శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎస్ఎల్‌జిసి ప్రాథమిక పాఠశాలలో ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎమ్ఆర్ చక్రవర్తి అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో గౌరవాధ్యక్షులు పివి.కృష్ణయ్య, అధ్యక్షులు పి.నాగరాజు, అసోసియేట్ అధ్యక్షులు వై.నాగరాజ, ఆర్థిక కార్యదర్శి కే.రమణయ్య, మహిళా కార్యదర్శి ఎమ్.సులోచన రాణి, ప్రధాన కార్యదర్శి ఎమ్.శ్రీనివాసులు అదనపు ప్రధాన కార్యదర్శి టి.రమేష్‌ను ఎన్నుకున్నారు.

సురేష్ కుటుంబానికి మంత్రి రోజా పరామర్శ



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రూరల్ మండలం కేబీఆర్ పురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు సురేష్ తండ్రి సుబ్బయ్య శెట్టి ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి ఆర్.కె.రోజా శుక్రవారం మండలంలోని కె.బి.ఆర్ పురంలో వైసీపీ నాయకుడు సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సురేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆ కుటుంబానికి తమ సాహాయ సహకారాలు తప్పక ఉంటుందని తెలియజేశారు. వైసీపీ నాయకులు, రాంప్రసాద్ రెడ్డి, న్యాయవాది రవీంద్ర, రాష్ట్ర మైనారిటీ వీఎం మహీన్, వైస్ ఎంపీపీ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మామిడి పంట నష్టపోకుండా చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-పాకాల: మండలంలోని వల్లివేడు రైతు భరోసా కేంద్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితులపై మామిడి పంట నష్టపోకుండా రైతులు చర్యలు చేపట్టే విధంగా జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ భాస్కరయ్య రైతులకు శుక్రవారం ఎం.పీ.ఈ.ఓ గోపాలకృష్ణ సమక్షంలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు గోపాలకృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాధాకృష్ణ, రంగనాయకులు, మహేంద్ర, విజయ కుమార్, బాలాజీ, రైతులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు పవిత్ర పరామర్శ



ప్రజాశక్తి-తొట్టంబేడు: మండలంలోని కాసరం గ్రామ వైసీపీ కార్యకర్తల కుటుంబాలను స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి శుక్రవారం పరామర్శించారు. వైసీపీ నాయకుడు సురేష్ సతీమణి సుజన అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆమెను పరామర్శిం చారు. ఆర్థిక సాయం అందించారు. అదే విధంగా ఇటీవల మృతి చెందిన కార్యకర్త గురవయ్య కుటుంబాన్ని పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం చేశారు.

తుపాన్ బాధితులకు బియ్యం పంపిణీ




ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దుబాయ్‌లో నివసిస్తున్న తిరుపతికి చెందిన ఎన్ఆర్ఐ డాక్టర్ ముక్కు తులసికుమార్ తిరుపతికి వచ్చిన ఆయన శుక్రవారం తుఫాన్ బాధితులకు హరే రామ హరే కృష్ణ రోడ్‌లోని ఎస్టీ కాలనీలో దాదాపు అరవై కుటుంబాలకు బియ్యం పంపిణీ చేశారు. స్నేహితులు దామోదర్, మల్లికార్జున, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు భోజనాలు...

ప్రజాశక్తి-గూడూరు రూరల్: జనవిజ్ఞాన వేదిక గూడూరు వారి ఆధ్వర్యంలో మనపాటి శ్రీనివాసరావు దాతత్వంలో శుక్రవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి గూడూరులో నిరుపేద గర్భిణులకు భోజనాలు (వెజిటబుల్ రైస్, గుడ్డు, అరటిపండు, బిస్కెట్ ప్యాకెట్స్) ముఖ్య అతిథిగా విచ్చేసిన రూరల్ సిఐ దశరథరామారావు ద్వారా పంపిణీచేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రామక్రిష్ణారావు, జెవివి అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, మనపాటి శ్రీనివాసరావు, చెంచునారాయణ, కటకం శ్రీను, విష్ణు, గుర్రం విజయ్ బాబు, ప్రసాద్, ఇబ్రహీం, మస్తాన్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

దుప్పట్లు, మంకీ క్యాప్‌లు..



ప్రజాశక్తి-గూడూరు రూరల్: డీఎస్ఆర్ మొబైల్స్ షోరూమ్ అధినేత సుధీర్ సంపూర్ణ సహాయ సహకారాలతో గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బాలాజీ నగర్‌లోని ప్రగతి కార్యాలయంలో 50 మందికి దుప్పట్లను, తల గుడ్డలను(మంకీ క్యాప్) బహుకరించారు. అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వాచ్ షాప్ రాము, సురేష్ రెడ్డి, పిల్లిల శీను, శ్రీనివాసులు, హరి, నాగరాజు, కృష్ణా రెడ్డి, సాయి తేజ దోనిపర్తి, సీవీఆర్ న్యూస్ సతీష్ పాల్గొన్నారు.

క్రైం న్యూస్

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య



ప్రజాశక్తి - పెళ్లకూరు: మండలంలోని తాళ్ళాయిపాడు గ్రామం హరిజనవాడలో నివాసం ఉంటున్న వేముల అల్లెయ్య (76)తండ్రి వెంకటేశయ్య గురువారం రాత్రి యధావిధిగా భోజనానంతరం తను ఉంటున్న గదిలోకి వెళ్లి రాత్రి ఉరివేసుకున్నాడు. తెల్లవారి కుటుంబ సభ్యులు చూసేసరికి అతను మృతి చెంది ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఆయన ఉరివేసుకొని మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ ఎం.మనోజ్ కుమార్ సంఘటనా స్థలం చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్‌వైర్లు తగిలి గొర్రెలు మృతి

ప్రజాశక్తి - పెళ్లకూరు: మండలంలోని అర్థమాల గ్రామంలో శుక్రవారం ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగి ఉండటం ఎవరూ గమనించలేదు. అదే గ్రామానికి చెందిన నాగయ్య అను వ్యక్తి గొర్రెలు మేతకు తీసుకెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో తెగిపడి ఉన్న విద్యుత్ వైర్లు తగిలి మూడు గొర్రెలు మృతి చెందాయి. వాటి విలువ సుమారు 45 వేలు ఉంటుందని స్థానికులు అంటున్నారు. గొర్రెలు మేపుకొని జీవనోపాధి సాగించే నాగయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

ఆటో బోల్తా - ఏడుగురికి గాయాలు

క్షతగాత్రులను పరామర్శించిన గూడూరు ఆర్డీఓ



ప్రజాశక్తి-గూడూరు రూరల్, గూడూరు : బాలాయపల్లి మండలంలోని పాలెంపాడు గ్రామానికి చెందిన ఏడుగురు ఆటోలో వజ్జావారిపాలెంకి ఓ పెళ్లి కార్యక్రమానికి వెళ్ళారు. తిరిగి వారి స్వగ్రామమైన పాలెంపాడుకు వస్తుండగా ఊరు సమీపిస్తున్న తరుణంలో పాలెంపాడు వద్ద ఒక్కసారిగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ ఆస్పత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు ఆయన సూచించారు. క్షతగాత్రులలో ఒకరికి మెరుగైన వైద్యం కోసం నెల్లూరులోని ప్రభుత్వ ఆసుపత్రికు 108 వాహనం ద్వారా తరలించారు. మిగిలిన ఆరుగురు గూడూరు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నిషేధం

ఎస్ఐ మంజునాథ్ రెడ్డి



ప్రజాశక్తి-బిఎన్‌కండ్రిగ: మండలంలో బహిరంగంగా మద్యం తాగుతున్న మందుబాబులపై ఎస్ఐ మంజునాథ్ రెడ్డి కొరడా జులిపిస్తున్నారు. ఐదు నెలల వ్యవధిలో దాదాపు 100 మందిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బుచ్చినాయుడు కండ్రిక మండలంలోని ఆయా హ్యాబిటేషన్‌లోని, సచివాలయలలోని మహిళా పోలీసుల సమాచారం మేరకు మండలంలో బహిరంగ మద్యపానంపై నిఘా పెట్టి చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. జూదం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతులు లేకున్నా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడడంపై మండలంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నిఘా పెట్టామని చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని, రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టామని ఆయన తెలిపారు. ఎలాంటి వారైనా ఈ తప్పిదాలకు లోనైతే క్షమించేదే లేదని వారిపై కఠిన శిక్షలు ఉంటాయని ఆయన తెలియజేశారు.

సిపిఎస్ ఉద్యోగుల శాంతియుత

మౌన మనోవేదన కరపత్రాల విడుదల



ప్రజాశక్తి -తిరుపతి (మంగళం): డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఏపీసీపీఎస్ ఉద్యోగులు సంఘం శనివారం తిరుపతి కలెక్టరేట్ ఎదుట సిపిఎస్ ఉద్యోగులు మౌన మనోవేదన సభను నిర్వహిస్తున్నామని, ఇందుకు సంబంధించిన శాంతియుత మౌన మనోవేదన కరపత్రాలను శుక్రవారం తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు రేగంటి దేవానంద్ విడుదల చేశారు. తిరుపతి జిల్లా పరిధిలోని సిపిఎస్ ఉద్యోగులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సిపిఎస్ సిబ్బంది డిటిలు లావణ్య, రోజారాణి, రూపశ్రీ, లక్ష్మీ, నరేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పివి.సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్రాయులు, ఉపాధ్యక్షులు సతీష్, సలహాదారు శ్రీనాథ్, తిరుపతి నగర కమిటీ అధ్యక్షుడు విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి మంజుల, మల్లీశ్వరయ్య, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ కార్యకర్త మృతికి నివాళి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పట్టణంలోని పురపాలక సంఘం చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త ఏకే మునుస్వామి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉండి మృతి చెందారు. విషయం తెలుసుకున్న నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ సంఘటనలకు వెళ్లి మృతి చెందిన ఏకే మునుస్వామి మృతి దేహానికి పూలమాల వేసి వారి కుటుంబాలకు సభ్యులను పరామర్శించి ఓదార్చారు. గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ ఏకే మునుస్వామి పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేశారని ఆయన లేని లోటు తీరని కొన్ని ఆడారు ఈ పరామర్శలు. టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు డిఎస్ గణేష్. పుత్తూరు పట్టణ కార్యదర్శి. గాలి జీవరత్నం నాయుడు. కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.